Regd. No. H/Nb 15 ఏడుప్రతి 50 పైసలు శుక్రవారం 1-9-1978

జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn డి. సి. హరిబాబు
ఫోన్ : 649
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు,
ప్రాంసరీనోట్లు, రైస్‌పెర్మిట్లు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీయబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 35

మీ గృహ నిర్మాణమునకు, వర్కుషాపులకు అవసరములకు కావల్సిన అన్నిరకముల ఇనుప సామాన్లకొరకు సంప్రదించండి.
రామా స్టీల్స్
ఫోన్ : 2017
హోల్‌సేల్ ఐరన్ మర్చంట్సు
సిమ్లా హోటల్ ప్రక్కన
ట్రంకురోడ్డు - నెల్లూరు

# ఇందిరాగాంధీపై మోజు తగ్గలేదు!

## వాకాడు సూళ్ళూరుపేటల్లో వేలాదిప్రజలు ఎగబడ్డారు

శ్రీమతి ఇందిరాగాంధిరాకవార్త నెల్లూరు జిల్లాఅంతా విద్యుత్తుమాదిరి ప్రసరించినట్లింది. 28తేది ఉదయం నుంచే అటు సూళ్ళూరుపేటకు, ఇటు వాకాడుకు జన ప్రవాహం మొదలయింది; తిరునాలకు తరలివెళ్ళినట్లు జనం తండోపతండాలుగా బయల్దేరారు. పదేళ్ళ పిల్లవాడు మొదలు డెబ్బయ్యేళ్ళ వృద్ధురాలిదాకా - అందరిదీ ఒకేమాట: అమ్మను చూడాలి, అమ్మను చూడాల. ఆ దేమి మోహమో, ఆ దేమి ఆరాధనో అర్థంకాదు.

మధ్యాహ్నం 11 గంటలకు సూళ్ళూరుపేట చేరాల్సింది. దారిపొడుగునా అడుగడుగునా జనం అడ్డగించడంతో మూడు గంటలు ఆలస్యంగా చేరుకున్నా హైస్కూలు ఆవరణం నిండుతూండేగానీ తరగలేదు. మండిఎండ. ఎండకాదుగదా, బోరున వర్షంకురిసినా పిట్టకదలరేమో ననిపించింది వారి ఆరాటం ఆసక్తి చూస్తుంటే!

శ్రీమతి ఇందిరాగాంధి వెంట ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, మంత్రులు శ్రీ ఎజ్. జనార్దనరెడ్డి, శ్రీ వెంకటస్వామి, శ్రీ ఎజ్. అమరనాథ్‌రెడ్డి, శ్రీ సి. దాస్ తదితరులు ఉన్నారు. తొలుత సూళ్ళూరుపేట తాలూకా ఇబ్బందుల్ని [illegible] శ్రీ పి. వి. సుబ్బారెడ్డి వినతిపత్రం చదివారు.

తర్వాత ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు స్వాగతిస్తూ, దేశం ముప్పయ్యేళ్ళుగా సాధించిన ప్రగతి ఇటీవల ఏళ్ళలో కుంటుపడిందని, దేశంలో హింస అరాచకం రోజురోజుకు మితిమీరిపోతున్నాయని అన్నారు. సామాన్యుడికేమో ధరలు పెరిగిపోతున్నాయి; రైతులకేమో గిట్టుబాటుధర రావడంలేదు - అన్నారు చెన్నారెడ్డిగారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో ఏర్పడిన తమ ప్రభుత్వం ఇప్పటికి తన విధానాలను రేఖామాత్రంగానే ఏర్పర్చగల్గిందని; బలహీనవర్గాల అభివృద్ధి కృషి చెయ్యడంలో తన ప్రభుత్వం ఎప్పుడూ వెనుకంజ వెయ్యదని, ఇరవైసూత్రాల ప్రణాళిక ప్రాతిపదికమీదనే రాష్ట్రప్రభుత్వం పనిచేస్తూందని ఆయనన్నారు.

తర్వాత శ్రీమతి ఇందిరాగాంధి చాలా క్లుప్తంగా మాట్లాడింది. ఆమె ఉపన్యాసాన్ని శ్రీ జనార్దనరెడ్డి తెలుగు చేశారు. శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రప్రజలు సరైన రాజకీయనిర్ణయం చేశారని; కాంగ్రెసు ఒక్కటే దేశాన్ని రక్షించగలదనే విశ్వాసాన్ని ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రప్రజలు నిర్ద్వంద్వంగా వెలిబుచ్చారని ఆమె అన్నారు. కాంగ్రెసంటే కేంద్రప్రభుత్వం

—తరువాయి 12 వ పేజీలో

### క్షమాపణ

గతవారం మొదటిపేజీలో స్పీకర్ మీద విసుర్లు అంటూ వెలువడిన కథనం ప్రచురించవలసింది కాదు. స్పీకరును ఇటువంటి వివాదాల్లోకి తీసుకరావడం మంచిసాంప్రదాయం కూడాకాదు. అయితే ఇది దురుద్దేశ్యంతో ఇచ్చిందికాదని మనవిచేస్తూ ఈ పొరపాటుకు చింతిస్తున్నాము.

—సంపాదకుడు జ. రై

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడగుచున్న



"మిట్సుబిషి"
పవర్ టిల్లర్

'అరు' జతల ఎద్దుల పనినిచేయును- 'ఒక్క' జత ఎద్దులపోషణతోనే, డీసెల్ ఆయిల్ ఖర్చుతక్కువ. రిపేరు ఖర్చూ తక్కువే. 25 ఎకరములలోపు రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడును. ట్రాక్టరుతో 6 సాళ్ళు దీనికి మడకతో సమానం. ట్రాక్టరువలె నుసుగులు వేయ నవసరంలేదు.

బహుముఖ ప్రయోజనాకారి 'మిట్సుబిషి'
★ ఎల్లుక్కి ★ రొంపిదుక్కి ★ కుప్పనూర్పుడు ★ 1½ టన్ను బరువు లాగుట ★ పైరులపై మందుచల్లుట ★ నీళ్ల పంపుచేయుట ★ పంటల మధ్య కలుపుతీయుట, ఇంకెన్నో!

Mfd. by: V. S. T. Tillers Tractors Ltd.
Bangalore-48
In technical collaboration with
MISTUBISHI
Heavy Industries: JAPAN

మా డీలర్లు:
ఇండస్ట్రియల్ ఇంజినీర్స్
ఫోన్ నెం. 445
ఆర్. ఆర్. స్ట్రీట్ — నెల్లూరు.

ఫ్రీ డెమోన్‌స్ట్రేషన్‌కొరకు సంప్రదించండి
బ్యాంకు అప్పులు ఇప్పించుటకు సహకరించెదము.

# చిత్రాల సంఖ్య పెరగడంతో పరిశ్రమలో తీవ్ర సంక్షోభం!

పెద్ద మీరిన నిర్మాణంవల్ల దక్షిణ భారత చిత్రపరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఇదివరకు ఎన్నడూ లేనంత ఎక్కువ సంఖ్యలో తమిళ, మలయాళ చిత్రాలు నిర్మిస్తుండడంవల్ల చాలా చిత్రాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. ఒకప్పుడు సమస్యలతో సతమతమవుతున్న పరిశ్రమ, ఈనాడు తయారయిన చిత్రాలను ఏ విధంగా విడుదలచేయాలో తెలియక అగమ్యగోచరంగా ఉంది. ప్రస్తుత సంవత్సరంలో మూడువందల్లో కలిపి నూరుకు పైగా చిత్రాలు నిర్మాణంలో ఉన్నాయట. కాని, దురదృష్టవశాత్తు మనకు అందుకు తగ్గట్టుగా థియేటర్ల సంఖ్య పెరగలేదు. కాబట్టి నిర్మాతలే ఒక క్రమబద్ధమయిన నియమావళిని ఏర్పరచుకో వలసిన సమయం ఆసన్నమయింది. కాని, రాజకీయ పార్టీలలో మాదిరిగానే, మన సినిమా వారిలోకూడా సమైక్యత అన్నది కరువై పోయింది.

వల్లకొట్టుగడింది, కేవలం పేరు ప్రఖ్యాతులకు ప్రాకులాడే షోకిల్లారాయుళ్ళ సినిమా రంగంలో అడుగు పెట్టినందువల్లనే ఈ అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. వీరికి సినిమాగురించి ఏమీ తెలియదు కాని సినిమా వారితో కలిసి తిరగాలన్న తపనమాత్రం ఎక్కువగా ఉంటుంది. అది కాస్తా తీరిపోగానే పలాయనం చిత్తగిస్తారు ఈ వీరి వల్ల లాభం పొందేది మూడవ శ్రేణి కళాకారులు. కానివరోక్షంగా, పరిశ్రమకు ఇది తీరని నష్టం. ఒకేసారి కొన్నిచిత్రాలు నగంలో ఆగిపోతే పంపిణీదార్లు ముందుకు రారు. ఒక్కొక్కప్పుడు కొంతమంది నటీనటుల భవిష్యత్తుకుకూడా మచ్చ ఏర్పడుతుంది. కాబట్టి, ఏ శ్రేయంలేని నిర్మాతలను అదుపులో పెట్టడం చాలా అవసరం.

ఇటీవల భారీచిత్రాల నిర్మాతలు, ఒకే సారి రెండు, మూడు సినిమాలు నిర్మించడం ప్రారంభించి, వీలయినంతవరకు పేరున్న ఆర్టిస్టులందరినీ తమవైపు తిప్పుకొంటున్నారు. ఇందువల్ల, చిన్నతరహా నిర్మాతలకు, వర్ధమాన దర్శకులకు దుర్భరంగా ఉంది. చిన్నమొన్నటివాకా,

## సినిమా

ఎ. వి. ఎం. వంటి పేరున్న సంస్థ, పత్రమంగా ఆదాయం లేదని, తమ స్టూడియో అను అహోసంస్థవారికి లీజుకిచ్చింది. కాని ఇప్పుడు పరిస్థితి తారుమారయి, సెట్సు మీద ఉన్న చిత్రాలకు చోటు వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు ఈ సంవత్సరం ఆఖరుకు తమిళంలో 120, తెలుగులో 100, మలయాళంలో 120 చిత్రాలు నిర్మాణమవుతాయని అంచనా. తమిళనాడు ప్రభుత్వం తీసు కొన్న వివిధ సహాయక చర్యలవల్ల ఆ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ బాగా పుంజుకొంది. ముఖ్యంగా, ఆరువన్నులు కలిపి 'కాంపౌండ్ పన్ను' విధించడం నిర్మాతలకు లాభదాయకంగా ఉన్నది. కలెక్షన్లూ బాగానే ఉన్నాయి.

కాని మనరాష్ట్రంలో కేవలం ప్రమాటలు తప్ప, నిజమయిన సహాయం ఇవ్వటిదాకా లేదు. చెన్నారెడ్డి ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను ఇంకా ప్రకటించాల్సి ఉంది ఈ జాప్యంవల్ల ఇప్పట్లో తెలుగు పరిశ్రమ హైదరాబాదులో స్థిరపడే అవకాశాలు కూన్యం. ఇంతకుమునుపయితే సబ్సిడీ కోసం అక్కడికి వెళ్ళేవారు. ఇప్పుడు ఆ పథకానికి స్వస్తిచెప్పడంతో తెలుగునిర్మాతలకు మాతృరాష్ట్రంమీద మోజు తీరిపోయింది. గత సంవత్సరం సెన్సారుబోర్డు ఆమోదం పొందిన నూరు తెలుగు చిత్రాలలో, 35కు పైగా హైదరాబాదులో నిర్మాణమయ్యాయి. సబ్సిడీ రద్దువల్ల ఆ ఉత్సాహం ఈసంవత్సరం ఉండకపోవచ్చు.

థియేటర్ల సంఖ్య విషయంలో దక్షిణ రాష్ట్రాలతో పోల్చిచూస్తే, మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నా, విడుదల అయిన చిత్రాలలో చాలావరకు ప్రదర్శనకు నోచుకోలేకపోతున్నాయి. ఇందుకు ముఖ్యకారణం పంపిణీదారుల గుత్తాధిపత్యం, మితిమీరిన థియేటర్ల బాడుగలు, దానికితోడు కొన్నిజిల్లాలలోని సినిమా హాళ్ళ యాజమాన్యం, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల గుప్పెట్లో ఉంది వీరికి హిందీ చిత్రాలమీద ఉన్న మోజు, మిగతా వాటి మీద సహజంగా ఉండదు.

ఈ సంక్షోభాన్ని అధిగమించాలంటే, తెలుగు పరిశ్రమకు చెందిన ప్రముఖులందరు కృషి చేయాలి. తమిళనాడు, కర్నాటకలలో మాదిరిగా, మనరాష్ట్రంలోకూడా, తెలుగుచిత్రాలను విధిగా సంవత్సరంలో కొన్ని వారాలపాటు ప్రదర్శింపజేసేందుకు తగినచర్యలను ప్రభుత్వం తీసుకోవాలి.



నెల్లూరులో 12, 13 తేదుల్లో నెప్మా నిర్వహించిన లలిత సంగీతం పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన చీరాల - కుమారి పుష్పలతకు కె. వి. ఆర్. షీల్డు అందిస్తున్న సంగీత దర్శకుడు సత్యం; మధ్య నెప్మా సుందరరామరెడ్డి

### సురేష్ నిర్మాణంలో "కళ్ళు"

మనకున్న టాలెంటెడ్ నిర్మాతలలో రామానాయుడిపేరు ముందుగా చెప్పుకోవాలి. ప్రేక్షకుల మనోభావాలను స్పష్టంగా అర్థంచేసుకోగలవ్యక్తి ఆయన. ఏ హీరోకి ప్రజలలో ఎంత ఇమేజ్ వుందో బాగా గుర్తిస్తాడు రామానాయుడు. అందుకే వివిధహీరోయిన్లతో, సురేష్ సంస్థద్వారా విడుదలయినచిత్రాలు తెలుగులోనే గాక, ఇతరభాషలలో కూడా బాగా విజయవంతమయినాయి. ప్రసిద్ధిచెందిన విజయాసంస్థ కూడా రామానాయుడితో చేతులు కలిపిందంటే, ఆయన ఎంతటిఘటికుడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

తెలుగు నవలలను తెరకెక్కించిన వారిలో ఆయన ప్రథముడు, కౌసల్యాదేవి 'చక్రవాకం', సులోచనారాణి 'సెక్రటరీ' 'జీవనతరంగాలు' నవలలు, పత్రికలలో కన్నా, సురేష్‌వారి చిత్రాలద్వారానే బాగా వెలుగులోకి వచ్చాయి.

ప్రస్తుతం రామానాయుడు, ప్రముఖ రచయిత శ్రీ గొల్లపూడి మారుతీరావు రచించిన 'కళ్ళు' నాటిక ఆధారంగా ఒక ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నటీనటులందరూ కొత్తవారట. తాతినేని రామారావు దర్శకత్వం వహిస్తారు.

ఇదిగాక శోభన్‌బాబు, వాణిశ్రీలతో 'ఎంకి - నాయుడుబావ', శోభన్ - కృష్ణలతో 'కానుడు-పరశురాముడు', నాగేశ్వరరావుతో మరొక భారీచిత్రాన్ని నిర్మించబోతున్నారు.

—తరువాత 11 వ పేజీలో




ఆథరైజ్డ్ స్టాకిస్ట్: ఫోన్: 2.
ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు-1

కంట్రాక్టర్లు, సబ్‌కంట్రాక్టర్లకు జరిపే చెల్లింపులనుండి పన్ను రాబట్టుకునేట్టుచూడండి

## ఆదాయంపన్ను చట్టంప్రకారం-

★ కేంద్రప్రభుత్వం లేదా ఏదైనా రాష్ట్రప్రభుత్వం, స్థానికసంస్థ చట్టరీత్యా ఏర్పాటైన కార్పొరేషన్, కంపెనీ లేదా సహకారసంఘానికి రు. 5,000 మించిన పనిని ఒక కంట్రాక్టుక్రింద చేసిఉన్నట్లయితే ఆ కంట్రాక్టరుకు చేసేచెల్లింపు నుండి 2% రేటున ఆదాయంపన్ను రాబట్టుకోవాలి.

★ ఒకవ్యక్తి లేదా హిందూ అవిభక్త కుటుంబంకాని కంట్రాక్టరువద్ద రు. 5,000కు మించిన విలువకు సబ్‌కంట్రాక్టుక్రింద జరిపిన పనికి ఒక సబ్‌కంట్రాక్టరుకు చేసిన చెల్లింపులనుండి 1% రేటున ఆదాయంపన్ను రాబట్టుకోవాలి.

★ కంట్రాక్టరు/సబ్‌కంట్రాక్టరుకు చెల్లించవలసిన డబ్బును వారిఖాతాకు జమ కట్టినప్పుడు లేదా నగదు లేదా చెక్కు/డ్రాఫ్టురూపంలో చెల్లించినప్పుడు ఏది ముందయితే దానిలో పైనచెప్పిన ప్రకారం ఆదాయం పన్నును రాబట్టుకోవాలి.

★ పైన పేర్కొన్నవిధంగా రాబట్టిన ఆదాయంపన్నును కేంద్రప్రభుత్వఖాతాకు సంపూర్ణంగాను, ఆదాయంపన్ను నిబంధనలలో పేర్కొన్న గడువులోగాను జమకట్టాలి.

ఆదాయం పన్నును క్రమం తప్పకుండా రాబట్టి, జమకట్టాలనే నిబంధనలను పాటించక పోయినట్లయితే మిగుల శిక్షార్హులవుతారు.

జారీచేసినవారు—
డైరెక్టర్ ఆఫ్ ఇన్స్‌పెక్షన్
(రిసర్చి స్టాటిస్టిక్స్ & పబ్లికేషన్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంటు
న్యూఢిల్లీ - 110001.

DAVP 78/155

# ఒకేరోజు రెండుకాలేజీలు, ఒక హైస్కూలు



బుచ్చి జూనియర్ కాలేజి ప్రారంభోత్సవ ఫలకంముందు—ఎడమవైపు: రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి, కలెక్టరు గోపాల రావు, విద్యామంత్రి వెంకటరామరెడ్డి, దొడ్ల ముద్దుకృష్ణారెడ్డి, ఆత్మకూరు శాసనసభ్యుడు సుందరరామరెడ్డి కుడివైపు: అల్లూరు శాసనసభ్యుడు జి. సుందరరామయ్య, దొడ్ల రామకృష్ణారెడ్డి.

కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగదంటారు. కాలేజివచ్చినా అంతేనేమో! కాకపోతే పొదలకూరు, బుచ్చి జూనియర్ కాలేజీలు ఉన్నట్లుండి ఈ విద్యాసంవత్సరమే ప్రారంభం కావడమేమిటి? అసలు పొదలకూరు జూనియర్‌కాలేజి గూర్చి ఏనాడూ

### ప్రారంభోత్సవాలు

పెద్దపట్టుదలగా అనుకున్నదిలేదు, ప్రయత్నించనూలేదు. అట్లాగే బుచ్చి కాలేజిని గూర్చి చెయ్యని ప్రయత్నంలేదు, మొక్కని వేల్పులేదు. అంత తీవ్రంగా తపనగా ప్రయత్నించిన కాలేజి ఇన్నేళ్ళు కదలకుండా, ఇప్పుడు సునాయాసంగా సులువుగా రావడమంటే, కళ్యాణం వచ్చినట్లే ఉంది.

మొన్న 26 తేదీన ఈ రెండు కళ్యాణాలూ సజావుగా జరిగిపోయాయి. రెండు జా. కా. లను విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ లాంఛనంగా ప్రారంభించారు; రెండు సభలనూ రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అధ్యక్షించారు. పొదలకూరు కాలేజి ప్రస్తావన నెల్లూరికం కాలేజి జనార్దనరెడ్డి ఆ ఊరు వెళ్ళినప్పుడొచ్చింది. తటుక్కున సభలో శ్రీ దేగా సుందరరామరెడ్డి 50 వేలు విరాళం ప్రకటించడం, శ్రీ జనార్దనరెడ్డి హామీ యివ్వడం, శాసనసభ్యుడు శ్రీ మమ్మల వెంకటరత్నం నాయుడు పట్టువదలకుండా ప్రయత్నించడం, నెలతిరగకముందే అనుమతివచ్చి కాలేజి ప్రారంభంకావడం— అంతా, వెంకటరత్నంనాయుడే వర్ణించినట్లు 'కలయో వైష్ణవమాయయో' అన్నట్లు జరిగిపోయింది.

సభను స్వాగతిస్తూ శ్రీ వెంకటరత్నం పొదలకూరుకు మరికొన్ని కోర్కెలు కోరారు— ముప్పైపడకల ఆస్పత్రి, మంచినీటిపథకం, పాలసేకరణకేంద్రం వగైరాలన్నీ కావాలన్నారు. వందలకొలాయిలు ఏర్పాటుచేసినట్లయితే గ్రామస్థులు 50 వేలు విరాళమిస్తారట.

'ఆత్మరక్షప్రబోధం'వల్ల తాను 50 వేలు విరాళమిస్తే, జనార్దనరెడ్డి శ్రైనముఖంవల్ల, వెంకట్రామరెడ్డి సహృదయంవల్ల కాలేజివచ్చిందని వారికి కృతజ్ఞతచెప్పారు శ్రీ దేగా సుందరరామరెడ్డి విరాళమిస్తేనే కాలేజి పెడ్తామనే షరత్తు వదలుకొని, ఎక్కడ అవసరమో అక్కడ విద్యాసంస్థలు నెలకొల్పాలంటూ, పై సంవత్సరం ఆత్మకూరుకు డిగ్రీ కాలేజి యివ్వండన్నాడు ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామరెడ్డి. నెలరోజుల్లో కాలేజిని సాధించిన జనార్దనరెడ్డిని ఎమ్మెల్యే శ్రీ సి. వి. శేషారెడ్డి అభినందించారు. ఈ కాలేజికొక హాస్టలు కావాలన్నారు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి.

మంత్రి జనార్దనరెడ్డి విద్యాసంస్థలను రాజకీయాలకు పలుకుబళ్ళకు లోనుకానివ్వకుండా, ఎక్కడైతే అవసరమో అక్కడే వాటిని స్థాపించదలచామని, ఆత్మకూరు డిగ్రీకాలేజికోసంకూడా ప్రయత్నిస్తామని అన్నారు. ఈఏడు రాష్ట్రంలో కొత్తగా పాలిక కళాశాలలు వస్తున్నాయని విరాళాలపట్ల ప్రభుత్వానికిష్టంలేదుగాని, కాలేజిలు నడపడం కష్టమవుతుందిగనుక విధిలేక వసూలుచేస్తున్నామని అయ

—తరువ 10 వ పేజీలో

# నంద్యాల చక్కెర ఫ్యాక్టరీ రైతులకిచ్చిన పరిహారం నెల్లూరువారికెందుకివ్వరు?



పొదలకూరు జూనియర్‌కాలేజి ప్రారంభోత్సవసందర్భంలో—
దాత దేగా సుందరరామరెడ్డి, విద్యామంత్రి వెంకటరామరెడ్డి,
కలెక్టరు గోపాలరావు రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి

### జిల్లావార్తలు

నెల్లూరు, కోవూరు తాలూకాలలోని చెరకు రైతుల గోడు గోడుగానే వుంది. వారి చెరకును ఫ్యాక్టరీ తీసుకునే స్థితిలో లేదు; కనీసం పరిహారంగానైనా కొంత మొత్తంచెల్లించే స్థితిలోనూ లేదు. అడిలోనే హంసపాదు అన్నట్లు. ఫ్యాక్టరీకంటే గొడవలే ముందు ప్రారంభమయ్యాయి.

26 తేదీ రాత్రి కోవూరు ప్రాంతానికి చెందిన కొందరు చెరకురైతులు వాహనాలకు వచ్చి మంత్రి జనార్దనరెడ్డిని, ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కోదండరామరెడ్డిని చుట్టుముట్టారు. ఈ రైతులకు చక్కెరఫ్యాక్టరీ డైరెక్టర్లలో ఒకరైన శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి నాయకత్వం. కోదండరామరెడ్డి గారినైతే ఆ రైతులు వూపిరి తిప్పుకోనివ్వలేదు; నాలుగువైపులా గుమిగూడి పట్టుకున్నారు. లేగుంటపాడుకు ఒక రైతు తన కడుపుమంటనంతా తీవ్రంగా వెళ్ళగ్రక్కాడు. అతనికి వుండేది పది ఎకరాల పొలమట; అంతా చెరకు వేశాడు. దాన్ని ఫ్యాక్టరీ తీసుకోలేదు. సంవత్సరానికి మూడుకార్లు వరి పెట్టుకునే వాణ్ణి, అదిపోయింది; చెరకు తీసుకోలేదు; నంభైవేలు అప్పు అయ్యాను. అప్పుపోను నాకు ఏమి మిగులుతుంది? అని అతను ఆవేదనతో వాపోతుండినాడు. వచ్చిన ప్రతి రైతూ ఆ విధంగానే తన ఘోష వెళ్ళగ్రక్కుతుండినాడు. 1 తేదీ లోగా ఏదైనా సహాయం చేస్తేతప్ప, లేకుంటే తాము నిరాహారదీక్షకు పూనుకుంటామంటూ వాళ్ళు కడమాటగా చెప్పుకుంటుండినారు. మంత్రి జనార్దనరెడ్డి, కలెక్టరు గోపాలరావు గారలు రైతులకు ఏకో సర్ది చెప్తుండినారు.

చెరకువేసిన ప్రతి రైతు ఘోషా ఈ విధంగానేవుంది. జిల్లాలో చెరకువేసిన రైతు అది అమ్ముడుపోకుంటే రెండువిధాలుగా నష్టపడతాడు. వరి నష్టం; చెరకుకు చెరకు నష్టం. అటువంటి నష్టాన్ని రైతు కోలుకోవడం సులభంకాదు; కొన్ని సంవత్సరాలుకాని తట్టుకోలేడు. కోవూరు చక్కెర ఫ్యాక్టరీ క్రింద రైతులు అటువంటి

—తరువ 10వ పేజీలో

మయూర
టెరీన్ షో రూం
కాపువీధి - నెల్లూరు
31-8-78 తేది ప్రారంభించబడినది
మా వద్ద జియాజీ, గ్వాలియర్, రేమాండ్స్ సూటింగ్స్, బాంబే డయింగ్, B. V మిల్స్ మరియు ఇతర మిల్లుల షర్టింగ్స్, దోవతులు సరసమైన ధరలకు విక్రయించ బడును.
విచ్చేయండి.
వడ్లపూటి నటరాజన్
ప్రొప్రయిటర్

ఉచితం ఉచితం ఉచితం
రూ. 35 ల విలువకలిగిన
ఐరన్ బాక్సు
ఉచితం
ఇండియా అంతట ఖ్యాతికలిగిన
కూల్ హోమ్ COOL HOME
సీలింగు ఫ్యాన్లతో
Sales and Service
Distributors:—
బాబు ఎలక్ట్రానిక్సు
కాపువీధి - నెల్లూరు
Phone: 1212.

